
మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 128 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 4 మే 2025 | వెల : 2-00

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



## ఉగ్రవాదుల్నే కాదు మద్దతుదారుల అంతు కూడా చూస్తాం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తాం
- ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది
- ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందనే బలంగా నమ్ముతున్న భారత్

# వాణిజ్యం బంద్

- పాక్ నుంచి అన్నిరకాల దిగుమతులపై భారత్ నిషేధం
- ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులన్నింటికీ వర్తిస్తుందని స్పష్టీకరణ
- కొరియర్లు, పార్సిల్ సేవలు కూడా పూర్తిగా నిలిపివేత
- పాక్ నౌకలేవీ భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం
- భారత్ నుంచి దిగుమతులను ఇప్పటికే నిలిపేసిన పాక్
- ఇరు దేశాల మధ్య రూ.80 వేల కోట్లకుపైనే వాణిజ్యం



స్వర్ణసాగరం న్యూఢిల్లీ

పహల్గాం ఉగ్రదాడి, అనంతర పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి అన్నిరకాల దిగుమతులను నిలిపివేస్తున్నట్టు భారత్ ప్రకటించింది. పాక్‌లో తయారైన, పాక్ నుంచి వచ్చే ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులు ఏవైనా సరే ఈ నిషేధం వర్తిస్తుందని శనివారం స్పష్టం చేసింది. అంతేకాదు ఆ దేశం నుంచి వచ్చే కొరియర్లు, పార్సిళ్లు వంటివాటిని కూడా పూర్తిగా నిలిపివేస్తున్నట్టు తెలిపింది. మరో వైపు భారత్‌లోని అన్ని నౌకాశ్రయాల్లోకి పాక్‌కు చెందిన, పాక్ జెండా ఉన్న ఎలాంటి నౌకలు ప్రవేశించకూడదంటూ నిషేధం విధించింది. ఇదే సమయంలో భారత నౌకలేవీ కూడా పాకిస్థాన్ పోర్టులకు వెళ్లవద్దని సూచించింది. "ప్రత్యక్షంగా, పరోక్షంగా పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయిన, ఆ దేశం నుంచి ఎగుమతి చేసే అన్నిరకాల ఉత్పత్తులపై నిషేధం విధి స్తున్నాం. అనుమతి ఉన్నవైనా, ఎలాంటి అనుమతీ అవసరం లేని ఉత్పత్తులు అయినా ఈ నిషేధం వర్తిస్తుంది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఇది అమల్లో ఉంటుంది. ఈ నిషేధం నుంచి ఏదైనా మినహాయింపు కావాలంటే.. ప్రభుత్వం నుంచి ముందుగానే అనుమతులు తీసు కోవాలి.." అని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) స్పష్టం చేసింది. జాతీయ భద్రత, ప్రజాప్రయోజనం నిమిత్తం ఈ చర్యలు తీసుకుంటున్నామని,

- మిగతా3లో



## రేషన్‌కార్డుదారులకు నో చింత

- కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్
- కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలు
- ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం
- బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియ




- అందుకనుగుణంగా మద్యం పాలసీ
- డబ్బులు బాగా రావాలని జగన్ చెప్పారు
- విజయ సాయిరెడ్డి, మిథున్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి కలిసి చర్చించాం
- వ్యాపారుల్ని 12%కమీషన్ అడిగాం
- ముడుపులు ఇవ్వనివారికి ఆర్డర్ బంద్
- కొన్ని డిస్టిలరీలను లాక్కునే బాధ్యత సాయిరెడ్డి, మిథున్ రెడ్డి తీసుకున్నారు
- సిట్ కస్టడీలో రాజ్ కసిరెడ్డి వెల్లడి
- చాణక్యతో కలిపి ప్రశ్నించిన అధికారులు
- మద్యం స్కామ్‌లో నేడూ సిట్ విచారణ




## వ్యాక్సిన్ తీసుకున్నా.. ఏడేళ్ల చిన్నారికి రేబిస్ వ్యాధి

- వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ఆమెకు రేబిస్ సోకినట్లు గుర్తింపు
- వ్యాక్సిన్ చివరి డోసు తీసుకోవడానికి ముందు వ్యాధి నిర్ధారణ

# చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?

- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్
- కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడదు
- కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు
- మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?



స్వర్ణసాగరం తాడేపల్లి

ఏపీలో రైతుల ఆందోళనలపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? అని ప్రశ్నించారు. జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా.. 'చంద్రబాబు.. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని,

- మిగతా3లో

## ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన



- అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారు
- రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారు
- మంత్రి పార్థసారథి



## శరవేగంగా బుల్లెట్ రైలు స్టేషన్ పనులు

- బి3 బేస్‌మెంట్ స్థాయి, స్టేషన్ గోడల బలోపేతం పూర్తయింది
- అదే సమయంలో సొరంగం పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు వెల్లడి : రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

## ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు


- రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్
- కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం
- రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం




స్వర్ణసాగరం అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. సోమవారం, మంగళవారం రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రానున్న రెండు రోజులు ఉష్ణోగ్రతలు 41.5 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఆదివారం శ్రీకాకుళం,

- మిగతా3లో



## బీ కేర్‌ఫుల్

- పలు రాష్ట్రాల్లో పిడుగుల వాన
- భారత వాతావరణ కేంద్రం హెచ్చరిక
- ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉంది

# ఉగ్రవాదుల్నే కాదు మద్దతుదారుల అంతు కూడా చూస్తాం



**న్యూఢిల్లీ:** ఉగ్రవాదుల్ని, వారి మద్దతు దారుల అంతు చూస్తామని మరోసారి హెచ్చరించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. మానవాళికి ఉగ్రవాదం అనేది అతి పెద్ద వినాశనకారి అని పేర్కొన్న మోదీ.. ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఉగ్రదాడి తర్వాత మోదీ మాట్లాడుతూ.. పహల్గామ్ పై ఘటనకు బాధ్యులైన వారిని ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రస్తక్తే లేదన్నారు. వారిని మట్టిలో కలిపేస్తామంటూ మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తాజాగా మరోసారి ఉగ్రచర్యలకు సంబంధించి హెచ్చరికలు జారీ చేశారు. శనివారం అంగోలా అధ్యక్షుడు మాన్యుయెల్ గొంకాల్వ్స్ లౌరెంకోతో కలిసి జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మోదీ.. ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మాన్యుయెల్ గొంకాల్వ్స్ లౌరెంకో భారత్ కు వచ్చిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది. ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందేనని బలంగా నమ్ముతున్న భారత్.. ఆ మేరకు ఆంక్షలు విధిస్తూ వస్తోంది. పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి ఉక్కిరి బిక్కిరి చేసే యత్నాలను ఇప్పటికే భారత్ ప్రారంభించింది. పాకిస్తాన్ పౌరులు భారత్ ను విడిచి వెళ్లిపోవాలనే ఆదేశాల దగ్గర్నుంచి పలు నిషేధాజ్ఞల్ని భారత్ అమలు చేస్తూ వస్తోంది. సింధూ జలాలను పాక్‌కు వెళ్లకుండా నిలిపివేయడం, భారత్‌లో పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖుల యూట్యూబ్ చానెళ్ల నిలిపివేత, భారత్ జలాల్లోకి పాక్ ఓడలు రాకుండా నిషేధం, పాక్ దిగుమతులపై నిషేధం ఇలా పలు రకాలైన ఆంక్షలతో పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు అసువులు బాసిన నేపథ్యంలో భారత్ తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ కు ఒకవైపు హెచ్చరికలు పంపుతూనే, ఏ క్షణంలో ఏం జరిగిన భారత బలగాలు సిద్ధంగా ఉండాలనే స్వేచ్ఛను కూడా వారికి అప్పగించింది. దాంతో పాకిస్తాన్ ఏమైనా కవ్వింపు చర్యలకు పాల్పడి యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తే అందుకు బదులు తీర్చుకునేందుకు భారత్ సిద్ధంగా ఉంది.

# పాక్‌పై మరిన్ని ఆంక్షలు

-మొదటిపేజీ తరువాయి

తక్షణమే ఈ నిర్ణయాలు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. భారత్ నుంచి వచ్చే దిగుమతులను నిషేధిస్తూ పాకిస్థాన్ ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా భారత్ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం పూర్తిగా నిలిపోయినట్లైంది.



**పరోక్ష దిగుమతులపైనా నిషేధంతో దెబ్బ..**

వాస్తవానికి పుల్వామా దాడి తర్వాత పాక్‌తో వాణిజ్యాన్ని భారత్ బాగా తగ్గించుకుంది. చాలా ఉత్పత్తులపై 200% కస్టమ్స్ సుంకాలు కూడా విధించింది. అయినా పళ్లు, నూనెగింజలు, ఔషధ మొక్కలు, బాదం, జీడిపప్పు వంటి డ్రైఫ్రూట్స్, రాగి ఖనిజం, గాజు ఉత్పత్తులు వంటి కొన్నిరకాల ఉత్పత్తుల దిగుమతులు మాత్రం నేరుగా జరుగుతున్నాయి. 2022–23లో భారత్ నుంచి పాక్‌కు సుమారు రూ.5,300 కోట్ల విలువైన ఎగుమతులు జరగ్గా.. పాక్ నుంచి దిగుమతుల విలువ సుమారు రూ.170 కోట్లు. అదే 2024–25 ఆర్థిక సంవత్సరంలో జనవరి నాటికి పాక్‌కు ఎగుమతులు సుమారు రూ.3,700 కోట్లకు తగ్గిపోతే.. దిగుమతులు కేవలం రూ.4 కోట్లలోపే కావడం గమనార్హం. అయితే ఆంక్షలు, సుంకాల నుంచి తప్పించుకోవడానికి.. పాక్ నుంచి చాలా వరకు ఉత్పత్తులను దుబాయ్, సింగపూర్, శ్రీలంక, ఇండోనేషియా వంటి దేశాలకు తరలించి, ఆయా దేశాల ఉత్పత్తులుగా చూపుతూ భారత్‌కు పంపుతుంటారని వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి. ఇలా పరోక్షంగా వచ్చే పాక్ ఉత్పత్తుల విలువ సుమారు రూ.5 వేల కోట్ల వరకు ఉంటుందని అంటున్నాయి. ఇప్పుడు పాక్ నుంచి ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపైనా నిషేధం విధిస్తున్నట్టు ప్రకటించడంతో.. పాకిస్థాన్‌లోని పలు రకాల పరిశ్రమలకు గట్టి దెబ్బపడుతుందని అంటున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి భారత్–పాకిస్థాన్‌ల మధ్య వాణిజ్యం విలువ రూ.84 వేల కోట్లకు పైనే ఉంటుందని వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థాన్ నుంచి ప్రత్యక్ష, పరోక్ష మార్గాల్లో.. రాగి, రాగి ఉత్పత్తులు, పండ్లు, డ్రైఫ్రూట్స్, పత్తి, హిమాలయాల రాతి ఉప్పు, సల్ఫర్, గ్రానైట్, కొన్నిరకాల ముడి ఖనిజాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఉన్ని, గాజు వస్తువులు, తోలు ఉత్పత్తులు భారత్‌కు దిగుమతి అవుతున్నాయి. ఇక భారత్ నుంచి ముఖ్యంగా మందులు, వ్యవసాయ ఉత్పత్తులు, కాఫీ, టీ, మసాలాలు, నూనెగింజలు పాక్‌కు ఎగుమతి అవుతాయి.

**పాక్ మీదుగా ఆ విమానాలు బంద్!**

భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో.. యూరోపియన్ దేశాల విమానాలు పాకిస్థాన్ గగనతలం మీదుగా కాకుండా, చుట్టూ తిరిగి భారత్‌కు చేరుకుంటున్నాయి. ఇప్పటికే ఎయిర్ ఫ్రాన్స్, బ్రిటీష్ ఎయిర్‌వేస్, స్విస్ ఎయిర్‌వేస్ సంస్థలు తమ విమానాలను మళ్లించి నడుపుతుండగా.. తాజాగా లుఫ్తాన్సా (జర్మనీ), ఐటీఏ ఎయిర్‌వేస్ (ఇటలీ), లాట్ ఎయిర్‌వేస్ (పోలండ్) కూడా ఇదే నిర్ణయం తీసుకున్నాయి.

**ప్రధాని మోదీతో ఒమర్ అబ్దుల్లా భేటీ పహల్గాం ఘటన తర్వాత తొలిసారి సమావేశం**

పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తొలిసారి భేటీ అయ్యారు. ప్రధాని నివాసంలో 30 నిమిషాలకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఉగ్రదాడితో పాటు అనంతర పరిస్థితులపై చర్చించారు. ఉగ్రదాడి ఘటన జమ్మూకశ్మీర్ ప్రజల మనస్సులను తీవ్రంగా కలచివేసిందని, హింసకు రాష్ట్ర ప్రజలు వ్యతిరేకమని ఒమర్ ప్రధానికి తెలిపారు.

# రష్యా విక్టరీ డే వేడుకలు.. రాజ్‌నాథ్ కూడా వెళ్లకపోవచ్చు..

**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొనకపోవచ్చని తెలుస్తోంది. రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌ను పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డే పేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుంది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అందింది. అయితే భారత్–పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదు. ఆయన రావట్లేదని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వెల్లడించింది. ఆ తర్వాత రాజ్‌నాథ్ వెళ్లారని వార్తలు వచ్చినా, ఇప్పుడు ఆయన పర్యటన కూడా రద్దయినట్లు తెలుస్తోంది. కాగా, ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.






## వ్యాక్సిన్ తీసుకున్నా.. ఏడేళ్ల చిన్నారికి రేబిస్ వ్యాధి

తిరువనంతపురం: కేరళలో ఏడేళ్ల బాలికకు రేబిస్ వ్యాధి సోకింది. ఆ అమ్మాయిని తిరువనంతపురంలోని శ్రీ అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రిలోచేర్పించారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ఆమెకు రేబిస్ సోకినట్లు గుర్తించారు. వ్యాక్సిన్ చివరి డోసు తీసుకోవడానికి ముందు వ్యాధి నిర్ధారణ జరిగింది. నెల రోజుల క్రితం ఆ అమ్మాయిని ఇంటి ముందు ఓ కుక్క కరిచింది. ఆ సమయంలో ఆమె పేరెంట్స్ వెంటనే హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఆ తర్వాత తాలూక ఆస్పత్రికి తీసుకుపోయారు. గాయాలన్నీశుభ్రం చేసి ఆ పాపకువ్యాక్సిన్ ఇచ్చారు. జ్వరం వస్తున్నట్లు ఆ అమ్మాయి ఓ వారం క్రితం ఫిర్యాదు చేసింది. అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రికి ఆ చిన్నారిని తరలించారు. కొన్ని రోజుల క్రితం ఆరేళ్ల చిన్నారి కూడా రేబిస్ వ్యాధితో మలప్పురంలో చనిపోయింది. కుక్కలు దాడి చేసినప్పుడు ఒకవేళ వాటి దంతాలు రక్తనాళాలకు దిగితే అప్పుడు రేబిస్ ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉంటుందని అవిత్తమ్ తిరునల్ ఆస్పత్రి డాక్టర్ బిందు తెలిపారు.

## పహల్గాం ఉగ్రదాడి.. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో అనుమానితులు?




**కొలంబో:** పహల్గాంలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులు కొలంబో చేరుకున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. కొలంబో ఎయిర్‌పోర్టులో భారీ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో ఎయిర్ పోర్ట్ సిబ్బంది, స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు. భారత్ నిఘా వర్గాల సమాచారంతో సోదాలు చేపట్టారు. శ్రీలంక ఎయిర్‌లైన్స్ చెందిన యూఎల్ 122 విమానంలో చేపట్టిన విస్తృత తనిఖీల్లో ఆరుగురు అనుమానితులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. పహల్గాం దాడితో సంబంధాలు న్నట్లు అనుమానం వ్యక్తమవుతున్నాయి. కాగా, పహల్గాం ఉగ్రదాడిపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇప్పటివరకు 3వేల మందికి పైగా ఎన్ఐఏ విచారించింది. ఇప్పటికే 90 మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లపై కేసులు నమోదుచేసింది. 100కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. రేపు(ఆదివారం) కేంద్ర హోంశాఖకు నివేదిక ఇవ్వనుంది. ఈ కేసులో భాగంగా 2023లో రాజౌరీలో జరిగిన ఉగ్రదాడి కేసులో అరెస్టయిన ఇద్దరు వ్యక్తుల్ని ప్రశ్నించింది. ప్రస్తుతం జమ్ములోని కోట్ భల్వాల్ జైల్లో ఉన్న లష్కరే తోయిబా ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ నిస్సార్ అహ్మద్, ముస్తాక్ హుస్సేన్‌ను విచారించింది. పహల్గాం ఉగ్రదాడిలో వీరికి సంబంధాలు ఉన్నాయా? అనే అనుమానంతోనే వారిని ఎన్ఐఏ అధికారులు విచారించినట్లు సమాచారం. పహల్గాం దాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులోపలు సంచలన విషయాలు వెలుగులో వస్తున్నాయి. ఈ దాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా, పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొంది. లష్కరే తోయిబా ఉగ్రవాదులే ఈ దాడికి పాల్పడినట్లు తేల్చింది. ఈ దాడికి పాకిస్థాన్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలోనే ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

## బీ కేర్‌ఫుల్..



దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు రాజస్థాన్ మొదలు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్ మీదుగా గంగాపరివాహక పశ్చిమబెంగాల్ వరకు పిడుగుల వాన పడే ప్రమాదం ఉందని ఐఎండీ పేర్కొంది. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా అసోం, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని..



తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది. ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శరవేగంగా బుల్లెట్ రైలు స్టేషన్ పనులు



**ముంబై :** ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) వద్ద బుల్లెట్ రైలు స్టేషన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. శనివారం బికెసి వద్ద నిర్మాణంలో ఉన్న భూగర్భ స్టేషన్‌ను వైష్ణవ్ సందర్శించి, క్షేత్రస్థాయి పనుల పురోగతిని సమీక్షించారు. 500 కి.మీ.లకు పైగా పొడవైన ముంబై–అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అమలు చేస్తున్న నేషనల్ హై–స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఎస్ఆర్‌సిఎల్) అధికారులు, సెంట్రల్ రైల్వే అలాగే వెస్టన్ రైల్వే ప్రతినిధులతో కలిసి పనుల పురోగతిని వైష్ణవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బికెసిలోని బుల్లెట్ రైలు ప్రారంభ స్టేషన్‌లో పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. బి3 బేస్‌మెంట్ స్థాయి, స్టేషన్ గోడల బలోపేతం పూర్తయిందని చెప్పారు. అదే సమయంలో సొరంగం పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. సొరంగం భాగం దాటి, భూసేకరణ తర్వాత మహారాష్ట్ర విభాగంలో కొనసాగుతున్న అన్ని పనులు అధిక వేగంతో కొనసాగుతున్నట్లు తెలిపారు.

**బహుళ అంతస్తులుగా బీకేసీ స్టేషన్**

బీకేసీలో ప్రపంచ స్థాయి స్టేషన్‌ను బహుళ అంతస్తుల్లో నిర్మించడానికి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. కార్యాచరణ ప్రాంతాలు బి1 నుండి బి3 స్థాయిల్లో ఉంటాయని, బి3 రైలు పార్కింగ్ ప్రాంతంగా, బి2 కార్యాచరణ విధుల నిర్వహణ, గ్రౌండ్ లెవల్‌తో కూడిన బి1 ప్రయాణీకులకు సేవలు అందిస్తుందన్నారు. బికెసి బుల్లెట్ రైలు స్టేషన్‌లో తవ్వకం పనుల్లో దాదాపు 76 శాతం పూర్తయినట్లు ఎన్‌హెచ్ఎస్ఆర్‌సిఎల్ అధికారులు తెలిపారు. ముంబై–అహ్మదాబాద్ హై–స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.1.08 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. వాటా ఒప్పందం ప్రకారం, భారత ప్రభుత్వం రూ.10 వేల కోట్లు, గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలు ఒక్కొక్కటి రూ.5 వేల కోట్లు విరాళంగా ఇస్తాయి. మిగిలిన నిధులు జపాన్ నుండి 0.1 శాతం వడ్డీకి రుణం ద్వారా అందించబడుతుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గత వారం ఈ ప్రతిష్టాత్మక బుల్లెట్ రైలు ప్రాజెక్టు 2028 నాటికి పనిచేయడం ప్రారంభిస్తుందని చెప్పారు.

# అమరావతిపైనే బాబు కోటి ఆశలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలల రాజధానికి మరి కొద్ది క్షణాల్లో శంకుస్థాపన జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి వచ్చి మరీ పాల్గొంటున్నారు. ముందుగా సేకరించిన 33 వేల ఎకరాలకు తోడు మరో 44 వేల ఎకరాలను సేకరించి దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందుకోసం ఎంతదూరమైనా వెళ్లేందుకు ఆయన సిద్ధపడుతు న్నారు. విమర్శలను సయితం పక్కన పెట్టి రాజధాని నిర్మాణం పూర్తయితే వచ్చేకిక్కు కోసం ఆయన వెయిట్ చేస్తున్నారు. తాను హైదరాబాద్ లో సైబరాబాద్ ను డెవలెప్ చేసినప్పుడు వచ్చిన ఇమేజ్ కు మించి అమరావతి నిర్మాణంతో రావాలని నాయుడుగారు భావిస్తున్నారు. అందు కోసం లక్షల కోట్ల రూపాయలను వెచ్చించడానికి సిద్ధపడు తున్నారు. తొలిదశలోనే దాదాపు నలభై మూడు వేల కోట్ల రూపాయల విలువైన పనులకు నేడు శంకుస్థాపన జరగుతుం ది. ఇంకా రాజధాని ప్రాంతంలో నవనగరాల నిర్మాణంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తే చాలు ఇక తన జీవితం చరితార్థమవు తుందని ఆయన భావిస్తున్నారు. అందుకే వందలకోట్ల రూపాయలు వెచ్చించి ఇంత ఆర్భాటంగా చంద్రబాబు నాయుడుఅమరావతి రాజధాని పనులకు శంకుస్థాపన మళ్లీ చేయనున్నారు. దీనికి రీ లాంచింగ్ అని పేరు పెట్టినా అమరావతికి హైప్ తెచ్చేందుకే మరోసారి శంకుస్థాపనలు చేయిస్తున్నారన్నది వాస్తవం. . దాదాపు డెబ్బయి ఏడు ఎకరాలు ఒక్క రాజధానిలో ఉండటంతో పాటు విజయవాడ, గుంటూరు నగరాలను కలిపితే ఇక ఏపీకి తిరుగుండదని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. అప్పుడు పెట్టుబడుల కోసం తాము కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదని, వాటంతట అవే వచ్చిపడతాయన్న నమ్మకంతో ఏపీ సీఎం ఉన్నారు. మరోవైపు వీలయినంత త్వరగా కేంద్ర ప్రభుత్వ సంస్థలను కూడా



ఏర్పాటు చేసే విధంగా సహకరించాలంటూ నేడు మోదీని చంద్రబాబు నాయుడు కోరనున్నారు. ఇప్పటకే కేంద్ర ప్రభుత్వ సంస్థలకు రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర నుంచి అనేక ప్రముఖ సంస్థలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరనున్నారు. దీంతో పాటు రైతులు ప్లాట్లుగా ఇచ్చిన భూమి పోగా ప్రభుత్వానికి భారీగా వేలాది ఎకరాలు మిగలనున్నాయి. ఈ మిగిలిపోయిన ఎకరాలను వేలం వేసినా రాజధాని నిర్మాణం కోసం చేసిన ఖర్చు వెనక్కు తిరిగి వస్తుందని చంద్రబాబు అంచనా. అందుకే తెగించి ఆయన ఈ నిర్ణయం తీసుకునట్లే కనపడుతుంది. వేగంగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసిన తర్వాత తనకు ఇంకేమీ ఆశ మిగలదని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అంటే ఆయన అమరావతి నిర్మాణాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో అర్థమవుతుంది. రాజధాని అమరావతి పూర్తయి న తర్వాత తనను తెగిడిన వాళ్లు కూడా ఖచ్చితంగా పొగుడ్తారని ముందుకు చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది తెలియాలంటే మరో మూడేళ్ల కాలం వెయిట్ చేయాల్సిందే.

# లిక్కర్ ఫండ్ వైసీపీకి




**అమరావతి**

'పార్టీకి బాగా ఫండ్ వచ్చేలా లిక్కర్ పాలసీ రూపొందించాలని జగన్ రెడ్డి ఆదేశించారు. విజయసాయి రెడ్డి ఇల్లు, స్టార్ హోటళ్లు, మా ఆఫీసులో పలుమార్లు సమావేశమై అందుకు అనుగుణంగా పాలసీ రూపొందించాం. సాయిరెడ్డి, మిథున్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి కలిసి చర్చలు జరిపాం. కమీషన్ల పర్సెంటేజీ పైనా చర్చించి డిస్టిలరీలకు చెప్పేశాం' అని వేల కోట్ల మద్యం స్కాంలో ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సిట్ విచారణలో సంచలన విషయాలు వెల్లడించినట్లు తెలిసింది. ముడుపులు ఇచ్చిన వారి లిక్కర్ ఆర్డర్ బాధ్యతలు మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి (ఏ2), బేవరేజెస్ కార్పొరేషన్ ఓఎస్డీ సత్యప్ర సాద్ (ఏ3)చూసుకున్నారని, ముడుపులు ఎవరికి చేరాయో తనకు తెలీదని చెప్పారు. శనివారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కస్టడీలో అధికారులు సుమారు 90కి పైగా ప్రశ్నలు సంధించారు. మొదట్లో రాజ్ కసిరెడ్డి(ఏ1) సరిగా సహకరిం చలేదు. అధికారులు ఉదయం ఏది అడిగానా.. 'లిక్కర్ స్కామ్ గురించి నాకెలా తెలుస్తుంది? నేను ఐటీ అడ్వైజర్‌గా ఉన్నాను. నాకు సంబంధం లేని వాటి గురించి మీరు అడిగితే నేను చెప్పలేను' అంటూ బుకాయించాడు. సిట్ అధికారులు కొన్ని ఆధారాలు ముందు పెట్టి ప్రశ్నించడంతో నీళ్లు నమిలిన రాజ్ కసిరెడ్డి అసలు గుట్టు విప్పాడు. 'వైసీపీ విజయం సాధించిన తర్వాత జగన్ రెడ్డి పిలిచి లిక్కర్ పాలసీ తయారు చేయాలి.. అందులో మన పార్టీకి బాగా ఫండ్ రావాలి.. సాయన్న, మిథు న్‌తో మాట్లాడు అని చెప్పారు. అప్పట్లో వైసీపీలో కీలకంగా ఉన్న ఆ ఇద్దరు నేతలకు ఈ విషయం చెప్పా. అప్పటికే వారికి జగన్ రెడ్డి ఆదేశాలున్నాయి. హైదరాబాద్‌లో 2019 అక్టోబరు 13న సాయిరెడ్డి ఇంట్లో ఫస్ట్ మీటింగ్ జరిపాం. మద్యం వ్యాపారులు కిక్ బ్యాక్స్ ఇస్తారని తెలిసి డిస్టిలరీల యజమా నుల్ని ఒక హోటల్‌కు పిలిచి 12 శాతం ఇస్తేనే ఏపీలో మీ ప్రొడక్ట్‌ను అనుమతిస్తామని చెప్పాం. కొందరు సరే అన్నారు. మరికొందరు ఆలోచిస్తామని వెళ్లిపోయారు. స్పందన లేని మద్యం కంపెనీల సరుకు ఆర్డర్ ఆపేయాలని వాసుదేవ రెడ్డి, సత్యప్రసాద్‌కు ఆ తర్వాతి సమావేశంలో చెప్పాం. కొన్ని డిస్టిల రీలను బలవంతంగా లాక్కునే బాధ్యత విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి తీసుకున్నారు. సజ్జల శ్రీధర్ రెడ్డి భాగస్వామి అయ్యాడు' అని మద్యం కుంభ కోణంలో కర్త, కర్మ, క్రియగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి సిట్ అధికారులకు వివరించినట్లు తెలిసింది.

**ఎదురెదురుగా కూర్చోబెట్టి...**

ముడుపుల డబ్బులు ఎవరు వసూలు చేశారో? ఎక్కడికి చేరా యో తనకు తెలియదని రాజ్ కసిరెడ్డి తొలుత బుకాయిం చాడు. పలువురు నిందితుల స్టేట్‌మెంట్లతో పాటు ఫోన్ డేటా, వసూళ్లకు ఏర్పాటు చేసుకున్న నెట్‌వర్క్, లిక్కర్ వ్యాపారులు చెప్పిన వివరాలను సిట్ అధికారులు ముందుంచారు. 'నన్ను ఇబ్బంది పెట్టొద్దు.. ఎవరు ఇచ్చారో, ఎవరికి చేరాయో నాకు తెలీదు' అంటూ కసిరెడ్డి బిక్కమొహం వేసినట్లు సమాచారం. అదే సమయంలో మరో నిందితుడు రాజ్ కసిరెడ్డి ముఖ్య అను చరుడు బూనేటి చాణక్యను ఎదురుగా కూర్చోబెట్టి అధికారులు ప్రశ్నించారు. ఇద్దరి నుంచి పొంతన లేని సమాధానాలు వచ్చా యి. విజయసాయి రెడ్డి, అనిల్ రెడ్డి, జగన్ ఓఎస్డీకి డబ్బులు అందజేశారా అని ప్రశ్నించగా, ఇద్దరూ వేర్వేరు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అప్పటికే సమయం పూర్తికావడంతో సిట్ అధికారులు వారిని విజయవాడ జైలుకు తరలించారు.

**నేడూ విచారణ**

ఆదివారం నాడు రాజ్ కసిరెడ్డి, చాణక్యను వేర్వేరుగా, ఇద్దరిని కలిపి విచారించి మరింత కీలక సమాచారాన్ని సేకరించేం దుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మూడో రోజు కస్టడీలో రాజ్ కసిరెడ్డిని ఏమి అడగాలి? అతడి ముఖ్య అనుచరు డు చాణక్యను ఏం విచారించాలి? అనే దానిపై సీఐడీ ఉన్నతాధి కారులు సిట్ బృందానికి కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. అందుకు అనుగుణంగా ప్రశ్నావళి సిద్ధం చేసుకుని మరిన్ని గుట్టుమట్లు నిందితుల నోటి నుంచి రాబట్టనున్నారు. ఏసీబీ కోర్టు రాజ్ కసిరెడ్డిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వగా, చాణక్యను శనివారం నుంచి ఐదు రోజుల పాటు కస్టడీకి ఇచ్చింది. దీంతో శని వారం ఇద్దరిని ఒకేసారి కస్టడీకి తీసుకుని సిట్ కార్యాలయాని కి తరలించారు. అంతకుముందు ప్రభుత్వా సుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. విచారణ అనంతరం ప్రభుత్వాసు పత్రిలో వైద్య పరీక్షలు చేయించి తిరిగి జైలు అధికారులకు అప్పగించారు.

# రాష్ట్రానికి నిధులు కావాలి అప్పు కాదు

## చంద్రబాబూ...మోదీని నమ్మి మోసపోకండి: షర్మిల

**అమరావతి :** "రాష్ట్ర అభివృద్ధికి, రాజధాని అమరావతికి కావాల్సింది అప్పులు కాదు, నిధులు. 'అభివృద్ధి చేస్తాం... భుజాలు కలుపుతాం' అంటూ మళ్లీ ప్రధాని నరేంద్ర మోదీ చెపుతున్న బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దు" అని పీసీసీ చీఫ్ షర్మిల, సీఎం చంద్రబాబుకు సూచించారు. శనివారం ఎక్స్ వేదికగా ఆమె ప్రధాని పర్యటనపై స్పందించారు. 'ఐదు కోట్ల మంది కలల సౌధం అమరావతికి 2015 నుంచి అన్నీ చేశామని పచ్చి అబద్ధాలు చెప్పారు. అన్నీ ఇస్తే మాకు రాజధాని నిర్మాణం ఇంతవరకు ఎందుకు కాలేదు? అమరావతి నిర్మాణానికి ఖర్చయే రూ.లక్ష కోట్లలో ఒక్క రూపాయి అయినా ప్రకటించారా? రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అని హామీ ఇచ్చారా? విభజన హామీలపై టైమ్ బౌండ్ క్లారిటీ ఇచ్చారా? చంద్రబాబు ఆత్మ పరి శీలన చేసుకోవాలి. మోదీని నమ్మి ఆయన మళ్లీ మళ్లీ మోసపో తున్నారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, అప్పు పుట్టందే జీతాలకు దిక్కులేదని చెప్పే మీరు... రాజధాని నిర్మాణానికి ఎవరిని అడిగి రూ.60 వేల కోట్లు అప్పు తెస్తున్నారు? వాటిపై వడ్డీల భారం మోసేదెలా? కేంద్రం మెడలు వంచే దమ్ములేక భావి తరాల మీద అప్పు భారాన్ని వేస్తారా?' అని షర్మిల ప్రశ్నించారు.





# జగన్‌కు రైతులపై చిత్తశుద్ధి లేదు : మంత్రి మనోహర్

**అమరావతి :** 'వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రైతులపై ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు. జగన్ పాలనలో రైతులకు రూ.1,674 కోట్లు చెల్లించకుండా పెట్టిన బకాయిలను మా కూటమి ప్రభుత్వం చెల్లించింది' అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రైతులకు మద్దతు ధర చెల్లించడం లేదని విమర్శిస్తూ శనివారం ఎక్స్ వేదికగా జగన్ చేసిన విమర్శలను మంత్రి తిప్పికొట్టారు. 'ఈ ఖరీఫ్ సీజన్‌లో 5.65 లక్షల మంది రైతుల నుం చి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. 24 గంటల్లో నే రూ.8,27.59 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. రబీ సీజన్‌లో 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రూ.2,722.81 కోట్లు జమ చేశాం. రైతుల కష్టానికి తక్షణ ఆర్థిక మద్దతు అందించాం' అని మంత్రి మనోహర్ వివరించారు.

## వైఎస్ భారతి స్కూల్ గురించి తెలుసా

**కడప :** పులివెందుల ప్రాంతంలో వెంకటప్ప స్కూలు చాలా ఫేమస్. వెంకటప్ప.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి గురువు. వెంకటప్పపై గౌరవంతో దీన్ని ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో.. వైఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ పాఠశాలను జగన్ 2007-08 విద్యా సంవత్సరంలో ప్రారంభించారు.ఈ పాఠశాల పులివెందులలోని భాకరాపురం వైఎస్ జగన్ ఎస్టేట్‌లో 15 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అత్యాధునిక వసతులతో దీన్ని నిర్మించారు. వైఎస్ భారతి ఈ పాఠశాల కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో అర్హులైన పేద విద్యార్థులందరికీ ఉచితంగా విద్య, దుస్తులు, పుస్తకాలు, ఇతర ఫీజులను వైఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. దీనికి భారీ స్థాయిలో స్పందన వచ్చింది.ఈ పాఠశాలను వైఎస్ రాజశేఖర రెడ్డి గురువు వెంకటప్ప జ్ఞాపకార్థంగా స్థాపించారు.పేద, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేశారు.ఈ పాఠశాల 2007-08 విద్యా సంవత్సరం నుండి కార్యకలాపాలు ప్రారంభించింది.వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల నడుస్తోంది.

## ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడేందుకు అవకాశం ఉందన్నారు. ఇవాళ తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.8 డిగ్రీలు, ప్రకాశం జిల్లా బోట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించారు.

## ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతి

-మొదటిపేజీ తరువాయి

మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కాగా.. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న(శుక్రవారం) పర్యటించారు. ప్రధానిమోదీ పర్యాటన ఆసక్తికరంగా సాగింది. అమరావతి సభ వేదిక నుంచి ఏపీలో రూ. 58 వేల కోట్ల పనులకు మోదీ శ్రీకారం చుట్టారు. ఏపీలో పలు ప్రాజెక్టలకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అమరావతి సభకు ఏపీలోని వివిధ జిల్లాల నుంచి రైతులు, ప్రజలు భారీగా తరలి వచ్చారు. అమరావతి సభ కోసం ఏపీ ప్రభుత్వం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లాల నుంచి ప్రజలను తీసుకురావడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## రేషన్‌కార్డుదారులకు నో చింత

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ గడువును కూడా విధించింది. ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది సర్కార్. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. పలు కారణాలతో ప్రజలు ఈ కేవైసీని పూర్తి చేయలేకపోయారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. కాగా.. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీపీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల చాలా మంది ఈకేవైసీని పూర్తి చేయలేకపోయారు. అలాంటి వారి కోసమే మరో రెండు నెలల పాటు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం

## ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన

**విజయవాడ:** అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారని ఏపీ మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. " సీఎం పనితీరు, దూరదృష్టిని ప్రధాని ప్రశంసించారు. రాష్ట్ర యువత కలలను అమరావతి నిజం చేస్తుందని ఆయన చెప్పారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ రంగాల్లో అమరావతి అభివృద్ధి చెందాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో కేంద్రం పని చేస్తోందని చెప్పారు. గత పాలకులు అమరావతిలో విధ్వంసం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకోగలమనే నమ్మకం కలుగుతోంది. సీఎం నాయకత్వంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు సాధ్యమే. ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన. అందుకు అనుగుణంగా అందరం కలిసి పని చేస్తాం" అని పార్థసారథి తెలిపారు.

## చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?

-మొదటిపేజీ తరువాయి

పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా?.

**రైతుల ఆందోళనపై వైఎస్ జగన్ ట్వీట్**

ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## ఇక చకచకా అమరావతి పనులు

విజయవాడ : ఏపీ రాజధాని అమరావతి ప్రాధాన్యత, ప్రత్యేకత, నిర్మాణంపై సాక్షాత్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కీలక వ్యాఖ్యలివి. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలతో ఏపీకి ఒక భరోసా, రాజధాని కల సాకారమైందన్న ఒక నమ్మకం కలిగినట్లు అయింది. రాజదాని అమరావతి నిర్మాణాన్ని మనం చెయ్యాలి?మనమే చెయ్యాలని మోదీ నొక్కిమరీ చెప్పారు. అంటే ఏపీలో ఇప్పుడున్నది కూటమి ప్రభుత్వం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడ్డాయి.కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంది. దీంతో రాజధాని నిర్మాణానికి పూచికపుల్లంతా అడ్డుకూడా రాదనేది మోదీ మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి కావాల్సిన నిధులిచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కావాల్సిందల్లా రాజధాని నిర్మాణం..అదీ కేంద్రం సహకారంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని మోదీ స్పష్టంగా చెప్పకనే చెప్పారన్నారు.వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంటి అన్నట్లుగా?కేంద్రంలో మోదీ సర్కార్ ఉండడంతో ఇక రాజధాని అమరావతి నిర్మాణానికి ఎవరూ అడ్డుపడరని..ఏదీ అడ్డు రాదని?చక చకా రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మించుకోవాలని ఫుల్ పవర్స్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. 2019 ఎన్నికల్లో జగన్ సీఎం కావడంతో అమరావతి నిర్మాణానికి ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. మూడు రాజధానుల అంశాన్ని జగన్ తెరపైకి తేవడంతో అప్పటివరకున్న అమరావతి తెరమరుగైంది.

# విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

## అంగన్వాడి కేంద్రాల తనిఖీలో సిడిపిఓ రాజ్యలక్ష్మి

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే3**

మండలం లోనికోడూరు సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలను ఇందుకూరుపేట సిడిపిఓ ఎం రాజ్యలక్ష్మి శనివారం తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కోడూరు అంగన్వాడీ కేంద్రం లో రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్తకు పలు సూచనలు ఇచ్చారు. కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇందుకూరుపేట ప్రాజెక్టు పరిధిలో వెంకటాచలం ముత్తుకూరు మండలాల క్రింద 242 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు కేంద్రాల నిర్వహణ తనిఖీలో భాగంగా పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. గర్భవతులు బాలింతల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు.చిన్నారుల బరువు ఎత్తు లను 1 తేదీ నుంచి10 తేదీ వరకు కొలతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బరువుల తేడాలను గుర్తించి ఎప్పటికప్పుడు రికార్డులు సరి చేసుకోవాలన్నారు.కోడూరు సౌతాములూరు కేంద్రాలను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయమై సెంట్రల్ టీంపర్యవేక్షణ ఉంటుందన్నారు. తాను ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తూ వాటిని సక్రమంగా నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు



# సైనికులే ఆదర్శంగా ఎన్ సి సి కేడేట్లు పయనించాలి

**వెంకటాచలం స్వర్ణ సాగరం మే 3**

10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు క్యాంపు కమాండెంట్ గణేష్ గౌదంగవే సారథ్యంలో యన్ సి సి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్–3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సరస్వతి నగర్ నందు గల అక్షర విద్యాలయ నందు గత ఆరు రోజులు నుంచి నిర్వహింపబడుతున్నది. ఈ క్యాంపులో శారీరక వ్యాయామం, యోగాసనాలు షిప్ మోడలింగ్,,ఆయుధ శిక్షణ,పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎన్ సి సి జనరల్, సోషల్ అవేర్నెస్,పేరెడ్ ట్రైనింగ్, రిగ్గింగ్,డిజాస్టర్ మేనేజ్ మెంట్, సీమాన్ షిప్,నేవల్ ఓరియంటేషన్,సీమాఫోర్, బోట్ వర్క్, యాంకర్ వర్క్,కమ్యూనికేషన్, లీడర్షిప్ తదితర విషయాలపై శిక్షణ నిచ్చారు.సోషల్ అవేర్నెస్, కమ్యూనిటి డెవలప్మెంట్, నేషనల్ ఇంటిగ్రేషన్ తదితర అంశాలపై ఉపన్యసించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం, ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ నెల్లూరు ఫైర్ మెన్ రాజేంద్ర ప్రసాద్, షేక్. ఏలియాజ్, కే. వెంకయ్య హెూం గార్డులు, డ్రైవర్ రియాజ్ తదితరులు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా ఆ ప్రమాదాల నుంచి కాపాడుకోవాలి ఎలాంటి నివారణ చర్యలు చేపట్టాలి తదితర విషయాలపై ప్రయోగాత్మకంగా కేడేట్లకు అవగాహన కల్పించారు.అనంతరం క్యాంపు అడ్జటెంట్ గుండాల నరేంద్ర బాబు క్యాంపు కమాండెంట్ తరపున జ్ఞాపికలను అందించారు.గణేష్ గౌదం గవే మాట్లాడుతూ అగ్నిమాపక దళం ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఫైర్ మెన్లు వారి ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, ప్రజల ప్రాణాలను కాపాడడానికి వీరోచిత సేవలు అందిస్తారని అభినందించారు. అలాంటి నిస్వార్థ సేవలు చేయడానికి ఎన్ సి సి కేడేట్లు వారిని స్ఫూర్తి గా తీసుకుని ముందుకు రావాలని, మాతృ భూమి సేవలో తరించే సైనికులను ఆదర్శగా తీసుకుని ఈదేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని కేడేట్లకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి రోజు సాయంత్రం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేడేట్లలోని అంతర్గత శక్తులను వెలికి తీసి వారి అభిరుచులను ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించిన వారిలో దాగున్నా సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టెంట్ మల్లికార్జున రెడ్డి,థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి,దివ్య, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఈశ్వర రావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, వివిధ కళాశాలలు, పాఠశాలల ఎన్ సి సి కేడేట్లు పాల్గొన్నారు.



# పురిటి పిల్లల ఐసీయూ ప్రారంభం



**నెల్లూరు స్వర్ణ సాగరం మే3**

సింహపురి వైద్య సేవ సమితి రిజిస్టర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జై భారత్ హాస్పిటల్ నందు పురిటి పిల్లల ఐసియు నూతనంగా ప్రారంభించడం జరిగినది. ఈప్రారంభోత్సవమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ వైద్య ఆరోగ్య మరియు వైద్య విద్యాశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పురిటి పిల్లల ఐ సి యు ప్రారంభించడం జరిగింది. ఆ సందర్భముగా మంత్రిగారు ప్రసంగిస్తూ సింహపురి వైద్య సేవాసమితి ట్రస్ట్ స్థాపించి 40 సంవత్సరాలకు పైగా పేదలకు సామాన్యులకు అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైనటువంటి వైద్యం అందించడం ద్వారా జయభారత హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నామని ఇంకా అనేక సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో జయభారత హాస్పిటల్ వారు నిర్వహిస్తున్నారని ఇంకా ఎన్నో ప్రజలు ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన మద్యం వ విధానంలో నాసిరకం మద్యం విక్రయించడం కారణంగా సదరు నాసిరకం లిక్కర్ తాగిన పేద ప్రజలు డయాలసిస్ బారిన పడి బాధపడుతున్నట్లుగా గుర్తించినందున వారి బాధలు అర్థం చేసుకున్న ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ 10 నెలల కాలంలోనే 18 నూతన డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించడం జరిగినది. అందులో భాగంగా ఈరోజు వింజమూరు మరియు పొదలకూరులో డయాసిస్ యూనిట్లు ప్రారంభించడం జరిగింది త్వరలోనే వెంకటగిరిలో కూడా డయాల సిస్ యూనిట్ ప్రారంభిస్తామని చెప్పారు. అందుకు గాను ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం ఎంతో ఉపయుక్తమైందని తెలిపినారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కేవలం 45 డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఏర్పాటు కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 10 నెలల కాలంలో ఏకంగా 18 డయాసిస్ సెంటర్ల ఏర్పాటు చేసి డయాలసిస్ బాధితులకు సేవ చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం డయాలసిస్ సెంటర్ల ఏర్పాట్లు ఎటువంటి శ్రద్ధ చూపనందున బాధితులు తీవ్రంగా ఇబ్బందులు గురైనట్లుగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో సింహపురి వైద్య సేవ సమితి ప్రధాన కార్యదర్శి నాగారెడ్డి హరికుమార్ రెడ్డి , వైస్ చైర్మన్ బాల సుబ్బారావు , కోశాధికారి గుర్రం సుధాకర్ ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మరియు జై భారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు..

# లారీని ఢీకొన్న కారు-ఇద్దరికీ గాయాలు

**పెళ్లకూరు స్వర్ణసాగరం మే 3 2.**



నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారి మార్గంలో దొడ్లవారిమిట్ట గ్రామ సమీపాన శనివారం ముందు వెళుతున్న లారీని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ గాయాలైనాయి. స్థానికుల సమాచారం మేరకు తిరుపతి నుండి నెల్లూరుకు వెళు న్న కారు మార్గం మధ్యలో దొడ్లవారిమిట్ట గ్రామం వద్ద ముందు వెళుతున్న లారీని ప్రమాదవశాత్తు ఢీకొనడం జరిగింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఇద్దరికీ గాయాలైనాయి. స్థానికులు చికిత్సలు నిమిత్తం నాయుడుపేటకు తరలించారు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.

# గురుపౌర్ణమి కి ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడే



## త్రైత సిద్ధాంత భగవద్గీత 4 వరోజు ప్రచారం దిగ్విజయం

**పూతలపట్టు స్వర్ణ సాగరం మే 3**

ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర్భంగా "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" దుత్తలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం పూతలపట్టు మండలం లోని ఏ కొత్తూరు, అమ్మేపల్లి, మిట్టపాలెం బత్తలవారిపల్లి , అనంతపురం, సామనత్తం 6 గ్రామాల్లోలి త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం జరిగింది. గురువు "గు"ణాతీతుడు అలాగే "రూ"పవర్జితుడు , గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి "గురు" అన్నారు... ఇంకా"గుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు" అని చెప్పవచ్చు ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకృష్ణుడు) గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటాము... పూర్వము "గురువు గుండ్రాయి లాంటి వాడు" సామెత గా అనెడి వారు , ఆది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు... దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి... ఆషాడ మాసం లో చంద్రుడు గుండ్రం గా పెద్ద గా ఉండుట వలన గురు పౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని మాత్రమే జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు

కార్యక్రమం లో త్రైత సిద్ధాంత–ప్రబోధ సేవాసమితి దుత్తలూరు అధ్యక్షుడు, బంగారు పాలెం, కుప్పం కమిటీ సభ్యులు జి.ప్రసాద్ గారు గారు, జి సుధాకర్, సి హెచ్ నాగరాజు, జి పెంచల రత్నం ఎం నాగమ్మ వై మహేందర్ డి రమణారెడ్డి, కె వెంకట సుబ్బమ్మ, పీ.పూర్ణిమ, జి మల్లీశ్వరి, ఎస్. రత్తమ్మ, జ్యోత్స్న , వెంకటమ్మ లు పాల్గొన్నారు

# వేటగాళ్ల బాంబు దాడిలో గాయపడ్డ ఏనుగు మృతి



**బంగారుపాళ్యం.మే 3**

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం బోడబండ్ల గ్రామం వద్ద గత నెలలో వేటగాళ్లు అడవి పందులకు పెట్టిన బాంబును 3 సంవత్సరాలు వయసు వున్న గున్న ఏనుగు నమలడంతో తీవ్ర రక్త గాయాలతో ఏనుగుల మందలో కలిసిపోయినది గత నెలలో ఫారెస్ట్ అధికారులు ద్వారా బోడుపండ్ల ఫారెస్ట్ పరిధిలోని అడవి లో ఎంత వ్యతికిన కనపడకపోవడంతో శనివారం చేపలు వేటకు వెళ్లిన వారికి ఏనుగు మండలంలోని మొగిలి గ్రామ సమీపంలోని గౌని చెరువు వద్ద గున్న ఏనుగు మృతి చెంది ఉండడంతోచెపలు వేటకు వెళ్లిన వారు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్టు అధికారులు వెటర్నరీ డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ సి హెచ్ శ్రీధర్



**కాణిపాకం మే 3 స్వర్ణ సాగరం**

గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సిహెచ్ శ్రీధర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సి హెచ్ శ్రీధర్ ఐ ఏ ఎస్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటం అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# అల్లిపురంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి ఘన స్వాగతం



**నెల్లూరు స్వర్ణ సాగరం మే3**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు అల్లిపురంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి గృహానికి చేరుకున్న సందర్భంగా మంత్రికి ఘన స్వాగతం పలికారు రాష్ట్ర మంత్రితోపాటురాజ్య సభ సభ్యులు బీదా మస్తాన్ రావు,నాయకులు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి,స్తానిక నాయకులు ఉన్నారు

# అల్లీపురం పీహెచ్సీ పరిశీలించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**నెల్లూరు స్వర్ణ సాగరం మే 3**

అల్లిపురంలోని సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిశీలించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎంపీ బీదా మస్తాన్ రావు తదితరులు.

# కనిగిరిలో నేడే ఉచిత సున్తీ కార్యక్రమం

**కనిగిరి స్వర్ణ సాగరం మే 03**



కే ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పామూరు రోడ్డు నందు గల ఎన్జీవో హెూమ్ ప్రాంగణంలో ఉచిత సున్తీ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు కే ఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్తీ చేయించుకునే చిన్నారుల పేర్లు ఆయా ప్రాంతాల మసీదుల్లో నమోదుచేయించుకున్న వారు 04.05.2025 ఆదివారంన ఎన్జీవో హెూం దగ్గరికి రావలసిందిగా ఆయన కోరడమైనది.కావున ఈ కార్యక్రమమునకు పట్టణంలోని పెద్దలు, పుర ప్రముఖులు, స్వచ్ఛంద సేవ సంస్థల నిర్వాహకులు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు తప్పక హాజరై సున్తీ చేయించుకునే చిన్నారులను ఆశీర్వదించి ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహాసభలు

## జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

**కనిగిరి స్వర్ణ సాగరం మే 03**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రకాశం జిల్లా 17వ మహాసభలో జూన్ 21 22 23 తేదీలలో దర్శి నగరంలో జరుగుతున్నట్లు జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ తెలిపారు.శనివారం స్థానిక దర్శి చెంచయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా 17వ మహాసభలకు దర్శినగరం వేదిక కానున్నదని ఈ మహాసభలలో ప్రకాశం జిల్లా అభివృద్ధికి సంబంధించినటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చి జరుగుతుందని ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం జీవన నాడీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించాలని అన్నారు.కూటమి ప్రభుత్వము ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని సూపర్ సిక్స్ పథకాలని అన్నిటిని కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో పట్టణ ప్రాంతాలు ఏర్పాటు చేసిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు దళితకుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందటి మోహన్ ఏఐవైఎఫ్ నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇఫ్రాజ్ బాలిరెడ్డి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ సి వి యూత్ అన్నదానం



**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు 70 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎస్ సి వి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ సివి నాయుడు కుమారుడు టిడిపి యువ నాయకులు ఎస్ సి వి దిలీప్ కుమార్ ,సత్ర వాడ ప్రవీణ్ కుమార్ ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు.

ఎస్ సి వి నాయుడు జన్మదిన పురస్కరించుకొని ఎస్సీవీ యూత్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద ఎస్సీ వి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు ఎస్ సి వి దిలీప్ కుమార్, సత్ర వాడ ప్రవీణ్ కుమార్ ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి వి యూత్ నాయకులు ఢిల్లీ ప్రతాప్, చెందు , సుదర్శన్ నాయుడు, ధనంజయ నాయుడు, గాలి మోహన్ నాయుడు, టిడిపి నాయకులు మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నారాయణ యాదవ్, సర్పంచ్ బాలాజీ నాయుడు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం మండల వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గా షేక్ రియాజ్



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 3**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల వైఎస్సార్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ జండామాను వీదికి చెందిన షేక్ రియాజ్ బాషా ను ప్రకటించింది మైనారిటి అయిన తనను తనపై నమ్మకంతో బంగారుపాళ్యం మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమించి నందుకు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి,జిల్లా ఇంచార్జి కరుణాకర్ రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ ఇంచార్జి సునీల్ కుమార్,మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి,రాష్ట్ర పాలఏకిరి సంఘం అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా,ఎంపీపీ అమరావతి,వైఎస్ ఎంపీపీలు శిరీష్ రెడ్డి, జయకుమార్, చిత్తూరు జిల్లా మాజీ వక్ బోర్డు కార్యదర్శి,చిత్తూరు జిల్లా ముస్లిం ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఫిరోజ్ అహమద్ (అన్న)లకు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో తనకు ఈ పదవి రావడంతో బంగారుపాళ్యం మండలం లో వైఎస్సార్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం



## ప్రజల గొంతుకగా పాత్రికేయులు

**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 03**

ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సామర్ల హరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ ప్రాంతం నేడు ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న విషయం గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాత్రికేయులు కొన్ని ముఖ్యమైన విషయాలపై చర్చించారు.ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం మే 3న జరుపుకునే ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పాత్రికేయుల ఆత్మీయత,సమర్పణకు నివాళి అర్పించే ప్రత్యేకమైన రోజు.పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు పోరాడే వారిని గౌరవించే ఈ రోజు,వాస్తవాలను వెలికితీసే జర్నలిజం పట్ల సమాజం కలిగించాల్సిన నమ్మకాన్ని మరింత బలపరుస్తుందన్నారు. ఈ సమావేశం ప్రధాన లక్ష్యం %-% గొంతు లేని ప్రజలకు గొంతుకగా మారడం,వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం. సమాచార స్వేచ్ఛ ద్వారా సమాజాన్ని మేల్కొలపడం పాత్రికేయుల ముఖ్యమైన బాధ్యతగా సమావేశంలో హైలైట్ చేయబడిందని పేర్కొన్నారు.వాస్తవ విషయాలను ప్రజలకు చేరవేసే ప్రక్రియలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సవాళు ,,బెదిరింపులు,తప్పుడు ఆరోపణలు వంటి అంశాలపై కూడా చర్చ జరగింది. అయినప్పటికీ,పత్రికా విలువను కాపాడేందుకు,ప్రజల హక్కుల కోసం నిలబడి మాట్లాడే ందుకు పాత్రికేయులు ముందంజలో ఉన్నారన్నారు.ప్రజల్లో పత్రికలపై విశ్వాసం పెంచేలా నిబద్ధతతో పనిచేయడం మీడియా కర్తవ్యమని,ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పునరుద్ఘాటించారు.ఈ సమావేశం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందన్నారు.పత్రికా స్వేచ్ఛ అనేది ఓ విలాసం కాదు, అది ప్రజాస్వామ్యంలో ఆవశ్య కమైన అస్త్రం గా అభివర్ణించారు.పాత్రికేయులు ఉమ మహేష్,కాతారి ప్రశాంత్,దొడ్డి శేఖర్,ఢిల్లీ ప్రకాష్,ఇళయరాజా,ఎలియేజర్ పల్లిపట్టు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కదిరి బాబురావుని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 03**



ఇటీవల వైయస్ఆర్ సీపీ విశాఖ పార్లమెంట్ పరిశీలకిడిగా మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు నియమితులైన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవుల భాస్కర్ రెడ్డి,కౌన్సిలర్ తమ్మినేని సుజాత రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ సి వి జన్మదిన వేడుకలు





**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎస్ సి వి యూత్ ఆధ్వర్యంలో జన్మదిన కేకులను ఏర్పాటు చేసి ఆనందోత్సాహాలతో జన్మ దినాన్ని నిర్వహించారు. పార్టీల కు అతీతంగా శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట, తిరుపతి నియోజక వర్గాలు కు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఎస్ సి వి నాయుడు ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు స్కిట్ మాజీ చైర్మన్ గురు దశరదన్, దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ జన్మదిన కేక్ ను ఏర్పాటు చేసి కట్ చేయించారు. గజ పూలమాలతో సత్కరించి పూల కిరీ టాన్ని అలంకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ సి వి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఎస్సీవీ యూత్ ఎస్సీ సెల్ నాయకులు ఈర్ల కిషోర్ ఆధ్వర్యంలో యువ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన కేక్ ను ఎస్సీవీ నాయుడు కట్ చేశారు. భారీ గజ మాలతో ఎస్సీ వీ నాయుడు ను సత్కరించారు. తొట్టంబేడు మండలం కొనతనేరి సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు ఆధ్వర్యంలో మండల నాయకులు జన్మదిన కేకును ఏర్పాటు చేసి ఎస్ సి వి నాయుడు చే కట్ చేయించారు. గజ పుష్పమాల తో పాటు ఆకర్షణీయమైన తలపాక ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీవీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అలాగే పలు వురు నాయ కులు కార్యకర్తలు అభిమా నంగా తీసుకు వచ్చిన జన్మదిన కేక్ ల ను ఎస్ సి వి నాయుడు కట్ చేసి, ఆనం దోత్సా హాలు నడుమ జన్మదిన వేడుకలు నిర్వహిం చుకుం టూ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాలు విచ్చేసిన నాయకులు పుష్ప మాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువ ల తో ఎస్ సి వి నాయుడు ను ఘనంగా సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఎస్ సి వి యూత్ నాయకులు మోగరాల గణేష్, హరి నాయుడు తదితరులు ప్రముఖ చిత్రకారుడిచే రూపొందించిన ఎస్ సి వి చిత్రాన్ని బహుకరించారు. పార్టీ నాయకులు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను తీసుకొచ్చి ఎస్సీవీ నాయుడు కు అందజేశారు. పలువురు వామపక్ష పార్టీల నాయకులు ఎస్ సి వి కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. పలువురు ప్రముఖులు ఎస్సీవీ నాయుడుకు చరవాణి లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీల కు అతీతంగా నాయకులు కార్యకర్తలు రావడంతో ఎస్ సి వి నాయుడు స్వగృహం వద్ద సందడి చోటుచేసుకుని ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.





# గౌసియా ఆశ్రమ 66వ ఉరుసుకు ఆహ్వానం- పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ




## కులమతాలకు అతీతంగా మిరియాల బాబా ఉరుసు మహోత్సవం

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 3**

కుల మతాలకతీతంగా గౌసియా ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిరియాల బాబా దర్గా నందు 66వ వార్షిక చందన ఉరుసు మహోత్సవముకు ఆహ్వానిస్తున్నామని ఆశ్రమ పీఠాధిపతి జుబేర్ హయత్ ఖాదరి తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మిరియాల బాబా దర్గా నందు ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు 66వ వార్షిక ఉరుసు చందన మహోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. 9వ తేదీ ప్రారంభం రోజున మిరియాల బాబా శిష్యుడైన దాము రెడ్డి ఇంటి నుండి చందనమును పురవీధులలో డప్పు వాయిదాలతో ఊరేగింపుగా ఆశ్రమం చేరుకొని పీఠాధిపతులచే ఫాతేహా చేస్తారని తెలిపారు. 10వ తేదీ ఎం ఎస్ ఏ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేస్తామని, రాత్రి 8 గంటలకు చిన్నపిల్లలచే మతసామరస్య కార్యక్రమాన్ని చేపడతామన్నారు. 11వ తేదీ మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామనమని ఆశ్రమ పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ తెలిపారు.

# స్కిల్ ఆఫ్ చిత్తూరు డిజిటల్ ట్రైనింగ్






**గుడిపాల స్వర్ణ సాగరం మే 03**

గుడిపాల రైతుల కోసం గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ ద్వారా ప్రతి రైతుసేవ కేంద్రంలో స్కిల్ అప్ చిత్తూరు డిజిటల్ ట్రైనింగ్.ఈ రోజు వసంతాపురం, 197 రామాపురం నందు జరిగింది. రైతులకు ఆధునిక డిజిటల్ నైపుణ్యం కలిగించి, సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం, వ్యవసాయ యాప్లు, డిజిటల్ పేమెంట్స్, యూ ట్యూబ్ ఛానల్స్ నిర్వహణ, వాతావరణం, మార్కెట్ ధరల గురించి రైతులకు అవగాహన కల్పించాము. ఈ కార్యక్రమం లో చిత్తూరు ఏడీఏ ఉమ గారు వ్యవసాయ అధికారి .మాధవి గారు మండల ట్రైనర్స . యోగ ప్రియ , తులసీరాం రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది.

## అల్లీ పురం PHC కి మౌలిక వసతులు కల్పిస్తాం.

## మంత్రి సత్యకుమార్ యాదవ్



**నెల్లూరు స్వర్ణసాగరం మే5**

రాష్ట్రంలో పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను నిర్మించేందుకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.శనివారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లతో కలిసి అల్లీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ అల్లీపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు 1 కోటీ 25 లక్షలు అవసరం అవుతాయని అంచనా వేశామని అన్నారు.తక్షణమే స్పందించి 30 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేసిన రాజ్యసభ సభ్యులు మస్తాన్ రావు ముందుకు వచ్చారని అందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.. శాఖపరమైన నిధులను జతచేసి అల్లీపురం పీహెచ్సీ కు మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్ల,సిబ్బంది కొరత తీవ్రంగా ఉందనీ ,దానిని తగ్గించడానికి పెద్దయెత్తున నియామకాలు చేపడుతున్నామన్నారు.. ఇటీవలే రాష్ట్రంలోని 17 టీచింగ్ హాస్పిటల్స్ ను సమీక్షించగా చాలా ఖాళీలను గుర్తించా మన్నారు. సెకండరీ ఆరోగ్యం లో, టీచింగ్ హాస్పిటల్స్ లో ఖాళీలను భర్తీ చేయుటకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నియోజక వర్గంలో 100 నుండి 300 పడకలు కలిగిన ఆసుపత్రులకు పబ్లిక్,ప్రైవేట్ పార్టనర్ షిప్ లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటున్నామన్నారు.అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పి పి పి పద్ధతిలో 100 నుండి 200 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషలిస్ట్ ల నియామకం వాక్ ఇన్ ఇంటర్వ్యూ ల ద్వారా కూడా చేపట్టేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు.అదేవిధంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. అలాగే పది రకాల దీర్ఘ వ్యాధులను గుర్తించి వాటిని జిల్లాల వారీగా మ్యాపింగ్ చేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ తో అనుసంధానం చేసి సరైన చికిత్స విధానంను రూపొందిస్తా మన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలను ఆరోగ్యపరంగా సంరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డి,డిఎంహెచ్వో డాక్టర్ సుజాత, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి

## పొగాకు కొనుగోలుకు కంట్రోల్ రూం ఏర్పాటు

## ప్రతిరోజు కొనుగోలు తీరును పర్యవేక్షించునున్న అధికారులు

## నలుగురు అధికారులతో విక్రయాలపై పరివేక్షణ





**పర్చూరు స్వర్ణ సాగరం, మే 3:**

బర్లీ పొగాకు రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. పొగాకు కొనుగోలు పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ఆదేశాలు జారీ చేశారు. బర్లీ టొబాకో కొనుగోలుపై పర్యవేక్షణ విక్రయాల తీరు తెన్నులు ఈ కంట్రోల్ రూమ్ పనిచేయనుంది. బర్లీ పొగాకు రైతులు సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం గత నెల 29న ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు రైతులు, రైతు సంఘాలు, పొగాకు కంపెనీ ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించింది. దీనికి స్పందించిన ప్రభుత్వం కొనుగోలుపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసింది. దీనిలో పొగాకు, వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులతో మోనిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. గుంటూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం రమేష్, అగ్రికల్చర్ మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి జ్యోతి, టొబాకో ఫీల్డ్ ఆఫీసర్ ఎ వంశీకృష్ణ, ఇండియన్ టొబాకో అసోసియేషన్ మెంబర్ ఎన్ శ్రీనివాసరావులతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో పొగాకు రోజువారీ విక్రయాలను పర్యవేక్షించేందుకు గుంటూరులోని పొగాకు బోర్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బర్లీ బ్లాక్ టొబాకో కొనుగోలు చేసిన వివిధ పొగాకు కంపెనీల నుండి అధికారుల కమిటీ ప్రతిరోజూ సమాచారాన్ని సేకరించి, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రతి రోజు సాయంత్రం 06.00 గంటలకు నివేదికను అందజేయనున్నారు. రైతుబిడ్డగా రైతు సమస్యలు తెలిసిన అధికారిగా పొగాకు రైతుల సమస్యను పరిష్కరించేలా ఎమ్మెల్యే ఏలూరి చూపిన చొరవ కృషి పట్ల రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

# పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య భీమా


## పొదలకూరులో వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్




**నెల్లూరు స్వర్ణ సాగరం మే 3.**

రాష్ట్రంలోని కోటి 65 లక్షల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 25 లక్షల ఆరోగ్య భీమా అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,కొద్ది రోజులలో ఇది అమలులోకి వస్తుందని ,ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్య భీమా పథకం అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.శనివారం సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకల డయాలసిస్ సెంటర్ ను మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దీనిద్వారా 1 కోటి 43 లక్షల పేద,22 లక్షల మధ్యతరగతి కుటుంబాలు లబ్ది పొందుతాయన్నారు.ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో కేవలం 7 మాత్రమే ప్రారంభించిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మూడు డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో డయాలసిస్ రోగులు పెరుగుతున్న వైనంపై శాస్త్రీయంగా పరిశోధించామని, కేవలం గత ప్రభుత్వంలో నాసిరకమైన మద్యం తాగటం వల్లనే కిడ్నీ , లివర్ కేసులు, నరాలకు సంబంధించిన కేసులు రెట్టింపైనట్లుగా గమనించామన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాటమాడటంతో కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డాయన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన మెరుగైన అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత పది నెలల్లో 4 లక్షల 95 వేల డయాలసిస్ చేసే సెషన్లు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఆరు లక్షల వరకు సెషన్లు చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా స్టెమి కార్యక్రమం ద్వారా గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్ లో అందించేందుకు 45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తున్నా మన్నారు. ఈవిధంగా ఇప్పటివరకు 2800 మం దికి ఇంజక్షన్లు అందిం చామని వారిలో కేవలం 12 మంది మాత్రమే చనిపోయారన్నారు . ఆ విధంగా 2788 మంది ప్రాణాలను కాపాడామ న్నారు . పేద ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు .అదేవిధంగా నాలుగు కోట్ల పది లక్షల మందికి ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు మూడు కోట్ల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లు పెట్టి ప్రత్యేక వైద్యుల ద్వారా చికిత్సలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను పేద ప్రజల ప్రాణం పోకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఐదు పడకల తో పాటు తమ సొంత నిధులతో మరో మూడు పడకలను ఏర్పాటు చేస్తున్న గొప్ప కార్యసాధకులు సోమిరెడ్డి కొనియాడారు.శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ప్రభుత్వ వైద్య శాలకు వెళ్ళ వచ్చునే ధైర్యం వచ్చిందన్నారు. సదరన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఎముకలు కీళ్ల సంబంధించిన డాక్టర్ను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పొదలకూరు ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచాలని మంత్రికి విన్నవించారు. ప్రజా జీవితంలో గౌరవంగా బ్రతకాలని జిల్లా చరిత్రలో ద్వేషపూరిత రాజకీయాలకు తావు లేదన్నారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖ మంత్రి ప్రజలకు సేవ చేయాలనే తపన గల వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ మునుస్వామి, స్తానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# దేవుడు ఒక్కడే... రూపాలే వేరు..?



## ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్

**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: మే (2)**

దేవుళ్లంతా ఒక్కటేనని... రూపాలే వేరని... అందులో మానవులు హిందువు, బైబిల్, కురాన్, జైన్ ,బౌద్ధ ఇతర మతాలు సృష్టించుకున్నారని... అంతమాత్రాన మానవుల్లో తేడాలు రావడం సహజంగా అవతరించిందని.. ఇది విడలాడితే మానవులంతా ఒక్కటేనని తెలియ వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ హిత బోధ చేశారు. మండలంలోని చిన్నతయురు సిఎస్ఐ చర్చి ఆవరణంలో శనివారం ఫ్యామిలీ ఫెస్టివల్ స్థానిక పాస్టర్ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యేకు స్థానిక పాస్టర్లే కాకుండా, సమీప నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొంటూ ఆయన సబికులకు ఇతబోది చేశారు.. దేవుడనేది ప్రతి మతక్ ఖండంలో ఉందన్నారు. ఇది ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, సీనియర్ నాయకులు భాస్కర్ నాయుడు, వేమన నాయుడు, ధనంజయ నాయుడు, పైనేలు మురళి, తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**ప్రమాద బాధితులని పరామర్శించిన ఎమ్మెల్యే**

మండలంలోని మూలూరు ఎస్టి కాలనీకి చెందిన మాజీ సర్పంచ్ బక్కయ్య కుమారుడు ప్రమాదంలో ఇటీవల... అంగవైకల్యం చెందాడు. స్థానికులు ఇచ్చిన సూచన మేరకు ఎమ్మెల్యే హాజరై ప్రమాద బాధితులను పరామర్శించి.. బాధితులకు ప్రభుత్వం ద్వారా ప్రోత్సాహం అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎస్టీ కాలనీవాసులతో మాట్లాడుతూ మీ గ్రామానికిగా శేఖర్వంతమైన రహదారులు నీటి సౌకర్యం మరియు ప్రభుత్వం తరపున అన్ని వసతులు ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ వాగులు వంకలు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు



## తహసిల్దార్ రవి శంకర్

**కనిగిరి స్వర్ణ సాగరం మే03**

ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తప్పవని కనిగిరి తహసిల్దార్ రవి శంకర్ తెలిపారు.శనివారం కనిగిరి పట్టణ పరిధిలో ఉన్న వాగులు వంకలు భూములను స్థానిక రెవిన్యూ అధికారులుతో పదిమంది రెండు బృందాలుగా ఏర్పడి వాగులు వంకలు కలిగిన ప్రాంతాలను ప్రత్యేకంగా ఆయన పరిశీలించి వాగుకు సంబంధించిన భూములకు హద్దులను ఏర్పాటు చేసి అందులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ హెచ్చరిక బోర్డులను ఎవరైనా తొలగించినచో ప్రభుత్వా బంధనలు ప్రకారం ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వైష్టవి ఆర్ ఐ సుధాకర్ వీఆర్వోలు ప్రసాద్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి భూదేవి విలేజ్ సర్వేయర్స్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.


# వైష్ణవి కలక్షత్రం కుమారి శ్రేయ వారిచే కూచిపూడి



కళాకారులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఏఈఓ రవీంద్రబాబు

**కాణిపాకం మే 3 స్వర్ణ సాగరం**

వైష్ణవి కళాక్షేత్రం కుమారి శ్రేయ వారిచే కూచిపూడి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దేవస్థానం నందు శనివారం సాయంత్రం కళానివేదన లో భాగంగా ఆలయ పుష్కరి నందు బెంగళూరుకు చెందిన వైష్ణవి కళాక్షేత్రం కుమారి శ్రేయ వారిచే కూచిపూడి నాట్య ప్రదర్శన సాయంత్రం ఆహ్లాద వాతావరణంలో ప్రదర్శించడం జరిగింది, ఈ కార్యక్రమమునకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, విచ్చేసి కళాకారులకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, శేషవస్త్రం తో అభినందించారు, ఈ కార్యక్ర మంలో ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, వాసు, ఇన్చార్జి సంతానం, పాల్గొన్నారు.



# 'హిట్ 3'తో రెండు రికార్డులు బ్రేక్ చేసిన నాని

హీరో నాని నుంచి లేటెస్ట్ గా 'హిట్ 3' సినిమా వచ్చింది. మే 01న రిలీజైన ఈ చిత్రానిక రెండు రోజుల్లోనే రూ.62 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు వచ్చాయి. మూవీపై కొందరికి నచ్చనప్పటికీ.. ఓవరాల్ గా మాత్రం థియేటర్లకు జనాలు వెళు_న్నారు. ఈ క్రమంలోనే నాని రెండు సరికొత్త రికార్డ్స్ సృష్టించాడు. గత కొన్నాళ్ల నుంచి తన ప్రతి సినిమాతో ఆకట్టుకుంటున్న నాని.. ఓవర్సీస్ అంటే విదేశాల్లోనూ తెలుగు ప్రేక్షకుల్ని ఫుల్ గా ఎంటర్ టైన్ చేస్తున్నాడు. హిట్ 3తో వరసగా 11వ సారి మిలియన్ మార్క్ వసూళ్లు సాధించాడు. ఈ క్రమంలోనే మహేశ్ బాబు సరసన చేరాడు. ఇంతకు ముందు మహేశ్ ఈ ఘనత సాధించాడు. మరోవైపు 5 కంటే ఎక్కువగా 1.5 మిలియన్ డాలర్ వసూళ్లు సాధించిన హీరోగానూ నాని నిలిచాడు. ఈ లిస్టులో ఇంతకు ముందు మహేశ్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఉన్నారు. ఇప్పుడు నాని కూడా వాళ్లతో చేరిపోయాడు. నాని అందరూ మీడియం రేంజ్ హీరో అంటున్నారు గానీ ఓవర్సీస్ లో వసూళ్లు చూస్తుంటే స్టార్ హీరోలకు ఏ మాత్రం తగ్గట్లేదని అనిపిస్తుంది. హిట్ 3 విషయానికొస్తే.. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కంటే వయలెన్స్ ఎక్కువుందనే టాక్ వస్తోంది. నాని కూడా ఈ విషయం ముందే చెప్పాడు. కాబట్టి ఈ తరహా రక్తపాతం సినిమాలు నచ్చేవాళ్లు హిట్ 3కి వెళ్తున్నారు. దీని తర్వాత అంటే త్వరలో 'ద ప్యారడైజ్' సెట్స్ లో నాని అడుగుపెట్టబోతున్నాడు. అనంతరం డైరెక్టర్ సుజీత్ తో ఓ మూవీ చేస్తాడు.



# అల్లు అర్జున్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం బరిలోకి దిగిన ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రం కోసం సన్నద్ధమవుతున్నారు. కోలీవుడ్ సంచలన దర్శకుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ యొక్క స్క్రిప్ట్ కూడా పూర్తయింది. అంతేకాకుండా, అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ సినిమా కోసం అల్లు అర్జున్‌కు శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. స్టీవెన్స్‌కు టాలీవుడ్‌లో మంచి అనుభవం ఉంది. గతంలో ఆయన ఎన్టీఆర్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో కలిసి విజయవంతమైన చిత్రాలకు పనిచేశారు. టాలీవుడ్ సర్కిల్లో ఆయన అనుభవజ్ఞులైన ఫిట్‌నెస్ నిపుణులు. అయితే తాను అల్లు అర్జున్‌తో పని చేయబోతున్నట్లు స్టీవెన్స్ వెల్లడించాడు. ఈ విషయాన్ని స్వయంగా లాయిడ్ స్టీవెన్స్ ఈరోజు - ద్వారా ధృవీకరించారు. అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఏఏ22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఒక శక్తివంతమైన డాన్ మరియు మాఫియా నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. యువ తమిళ సంగీత దర్శకుడు సాయి అభ్యంక్కర్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అల్లు అర్జున్ మరియు అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. లాయిడ్ స్టీవెన్స్ రాకతో అల్లు అర్జున్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారని అభిమానులు ఆశిస్తున్నారు.



# ఓటీటీలో రాబిన్?హుడ్.. ప్రకటనతో క్లారిటీ

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటించిన రాబిన్?హుడ్ మూవీ ఓటీటీలోకి రానుంది. ఈ ఏడాదిలో మార్చి 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి అంచనాలతో థియేటర్స్‌లోకి వచ్చింది. అయితే, మొదటిరోజే మిక్స్ టాక్ రావడంతో అనుకున్నంత కలెక్షన్స్ రాబట్టలేకపోయింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేనీ, రవిశంకర్ ఈ మూవీని నిర్మించారు. ఇందులో నితిన్, శ్రీలీలతో పాటు రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిశోర్, కేతిక శర్మ మెప్పించగా.. ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ క్యామియో రోల్‌తో కనిపించారు. రాబిన్?హుడ్ సినిమా జీ తెలుగు టీవీ ఛానెల్?లో మే 10వ తేదీన సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నట్లు ఒక పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. అయితే, జీ5 ఆప్‌కమింగ్ సినిమాల విభాగంలో మే 10న ఓటీటీ విడుదల కానుందని ఒక ప్రకటన ఉంది. కొద్దిరోజులుగా జీ నెట్‌వర్క్ ఇలాంటి స్ట్రాటజీనే అమలు చేస్తోంది. కొత్త సినిమాలను టీవీ ప్రీమియర్, ఓటీటీ స్ట్రీమింగ్‌కు ఒకేసారి విడుదల చేస్తుంది. గతంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమా విషయంలో కూడా ఇదే ప్లాన్‌ను జీ తెలుగు అమలు చేసింది. ఇప్పుడు రాబిన్‌హుడ్ చిత్రం విషయంలోనూ దానిని అమలు చేస్తున్నట్లు అర్థం అవుతుంది. మే 10 నుంచి జీ తెలుగు ఓటీటీలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు ఫైనల్ అయింది. సుమారు రూ. 50కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 10 కోట్లు కూడా రాబట్టలేదని టాక్. రామ్ (నితిన్) అనాథ. చిన్నప్పుడు అతన్ని ఓ పెద్దాయన హైదరాబాద్‌లోని ఓ అనాథ ఆశ్రమంలో చేర్పిస్తాడు. అక్కడ తినడానికి తిండిలేక ఇబ్బందిపడుతున్న తోటి పిల్లల కోసం దొంగగా మారతాడు. పెద్దయ్యాక 'రాబిన్‌హుడ్' పేరుతో ధనవంతుల ఇళ్లలో చోరీలు చేస్తుంటాడు. అతన్ని పట్టుకోవడం కోసం రంగంలోకి దిగిన పోలీసు అధికారి విక్టర్(షైన్ చాం టాకో) ఈగోని దెబ్బతీస్తూ ప్రతిసారి దొరికినట్లే దొరికి తప్పించుకుంటాడు. దీంతో విక్టర్ రాబిన్‌ని పట్టుకోవడమే టార్గెట్‌గా పెట్టుకుంటాడు.



# ఎవరినీ బాధపెట్టే ఉద్దేశం తనకు లేదు

## ట్రైబల్ వ్యాఖ్యలపై క్షమాపణలు తెలిపిన విజయ్ దేవరకొండ

టాలీవుడ్ సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయిన విషయం తెలిసిందే. గత నెల 26న జరిగిన తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ట్రైబల్ అనే పదం వాడడు. అయితే ఈ వ్యాఖ్యలు ఆదివాసులను అవమానించేలా ఉన్నాయని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ ఆరోపించడంతో పాటు హైదరాబాద్ లోని ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గిరిజనులను అవమానించేలా మాట్లాడడం దారుణమని, విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఈ వ్యాఖ్యలను పలు ఆదివాసి సంఘాలు తప్పుబట్టడమే కాకుండా క్షమాపణలు చెప్పాలని కోరాయి. తాజాగా ఈ వివాదంపై విజయ్ దేవరకొండ క్షమాపణలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ తెగల వారిని తాను ఎంతో గౌరవిస్తానని, వారిని దేశంలో అంతర్భాగంగా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎవరినీ బాధపెట్టే లేదా లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని విజయ్ తేల్చి చెప్పారు. అలాగే దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చే సమయంలో, తన సోదరుల వలె భావించే భారతీయులలో ఏ ఒక్క వర్గాన్ని కూడా తాను ఉద్దేశపూర్వకంగా ఎలా వేరు చేస్తానని ఆయన ప్రశ్నించారు.